రైతన్నా మీ కోసం కార్యక్రమాన్ని పరిశీలించిన వ్యవసాయ అధికారి

యాడికి, నవంబర్ 26 (అనంత ప్రభ)

యాడికి మండల పరిధిలోని రాయలచెరువు, నిట్టూరు, యాడికి గ్రామాలలో జరుగుతున్న రైతన్నా మీ కోసం కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ఏవో మహబూబ్ బాషా మంగళవారం పరిశీలించారు. గ్రామాల్లోని రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యాడికి మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో ఏవో మహబూబ్ బాషా రైతులతో కలిసి రైతన్నా మీకోసం పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ రైతులకు వ్యవసాయానికి సంబంధించిన ఎలాంటి ఇబ్బందులు, సాంకేతిక సందేహాలు ఉన్నా సంబంధిత రైతు సేవా కేంద్రంలో ఉన్న వ్యవసాయ సిబ్బందిని వెంటనే సంప్రదించాలని, ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక సేవలను అందిస్తోందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు రాగుల వీర రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అగాపే వృద్ధాశ్రమంలో నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ

యాడికి, నవంబర్ 26 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రములోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం జరిగింది. ఉమ్మడి వెంకట్రామిరెడ్డి, ప్రకాశమ్మ దంపతుల మనవరాలు ధన్వి రెండవ పుట్టినరోజు పురస్కరించుకుని, వారి కూతురు కందురి కిరణ్మయి, అల్లుడు కందురి నిఖిలేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆశ్రమంలోని నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేశారు. సాధారణంగా పిల్లల పుట్టినరోజులను కేక్ కటింగ్, విందులు వంటి వేడుకలతో జరుపుకునే సందర్భంలో, ఈ కుటుంబం సామాజిక బాధ్యతను గుర్తించి, చలికాలం దృష్ట్యా వృద్ధులకు, నిరాశ్రయులకు అవసరమైన దుప్పట్లు అందజేయడం మంచి సేవా కార్యక్రమంగా నిలిచింది. ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్‌తో పాటు ఆశ్రమంలోని వృద్ధులు, నిరాశ్రయులు అందరూ హర్షం వ్యక్తం చేస్తూ చిన్నారి ధన్విని ఆశీర్వదించారు. సేవా కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

స్టార్ ప్యారడైజ్ హైస్కూల్‌లో అట్టహాసంగా ఫుడ్ ఫెస్ట్ 2025

యాడికి, నవంబర్ 26 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రములోని స్టార్ ప్యారడైజ్ హైస్కూల్‌లో బుధవారం ఫుడ్ ఫెస్ట్ 2025 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 8వ, 9వ తరగతి విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల వంటకాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు స్వయంగా సిద్ధం చేసిన బీట్‌రూట్ హల్వా, పాల కోవా, కేసరి, గులాబ్ జామున్, టమోటా రైస్, చపాతి, గుత్తివంకాయ, కరివేపాకు రైస్, పులిహోర తదితర వంటకాలు విద్యార్థులు రుచికరంగా చేశారు. ఈ సందర్భంగా పాఠశాల మేనేజ్‌మెంట్ సభ్యుడు నాగేంద్ర మాట్లాడుతూ ఫుడ్ ఫెస్ట్‌లాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తాయని, పాఠశాల చదువుల ఒత్తిడిలో ఉన్న విద్యార్థులకు ఇలాంటి చక్కని కార్యక్రమాలు ఉపశమనాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పరమేష్, సుమాంజలి, అమరావతి, కుమారి, కృష్ణవేణి, మల్లికా బేగం, శశినేత్ర, తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు

కేజీబీవీలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

యాడికి, నవంబర్ 26 (అనంత ప్రభ)

యాడికి మండలం వేములపాడు గ్రామ సమీపంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రత్యేక అధికారి నిర్మల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులచే మాక్ అసెంబ్లీ తదితర కార్యక్రమాలను నిర్వహించి ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపొందించారు. అనంతరం పాఠశాల ప్రత్యేక అధికారి నిర్మల విద్యార్థులకు రాజ్యాంగ ప్రాముఖ్యత, దాని రూపకల్పన, పౌరుల హక్కులు బాధ్యతలు వంటి అంశాలపై వివరణాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యమ్. ఎస్. యమ్. ఈ. ప్రమోషన్ కౌన్సిల్ చైర్మన్ కు శాలువతో సత్కారం

అనంతపురం, నవంబర్ 26 (అనంత ప్రభ)

విజయవాడ ఈరోజు యమ్. ఎస్ యమ్. ఈ. ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ దేవరాజ్ గారు మరియు హం %ఉ% మరిప్స్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు గారి ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో యమ్. ఎస్. యమ్. ఈ. ప్రమోషన్ కౌన్సిల్ చైర్మన్ గా నన్ను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు వారి ఆహ్వానం మేరకు కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం శాలువతో సత్కరించడం జరిగింది ఇజిప్ ఆటోస్ మరియు సోలార్ కంపెనీ తో కలిసి యమ్. ఎస్. యమ్. ఈ. ద్వారా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేస్తున్న సబ్సిడీ పథకం ద్వారా మూడు వీల్లర్ ఆటోలు మరియు సోలార్ పవర్ యూనిట్లు ఇవ్వడానికి సన్నాహాలు చేయడం జరుగుతుంది.

ఫీవర్ సర్వేపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బం

యాడికి, నవంబర్ 26 (అనంత ప్రభ)

జిల్లా మలేరియా అధికారి డి. ఓబులు ఆదేశాల మేరకు యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహించారు. యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి సూచనలతో తాడిపత్రి మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు మరియు వైద్య సిబ్బంది యాడికి ఒకటో సచివాలయం పరిధిలో పర్యటించారు. ఈ సర్వే సందర్భంగా ప్రజలకు డ్రై డే ప్రాముఖ్యత, ఇంటి అవరణంలో నీరు నిల్వ ఉండే ప్రదేశాలను శుభ్రం చేసే విధానం గురించి అవగాహన కల్పించారు. పూలకుండీలలో, వాడిన టెంకాయ బోండాలలో, టీ కప్పుల్లో, పాత టైర్లలో నిల్వనీరు కాకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం నీటి తొట్లను శుభ్రపరచి ఒక గంటపాటు ఆరబెట్టిన తర్వాత మాత్రమే నీరు నింపుకోవాలని అధికారులు తెలియజేశారు. అదే విధంగా యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్‌ను పరిశీలించిన అధికారులు, ల్యాబ్ టెక్నీషియన్ శిరీషకు ఫీల్డ్ నుంచి వచ్చే ప్రతి స్లైడ్‌ను తప్పనిసరిగా పరీక్షించాలని ఆదేశించారు. జ్వరం వచ్చిన ప్రతి రోగికి డెంగ్యూ, మలేరియా, చికెన్‌గునియా, టైఫాయిడ్ తదితర రక్తపరీక్షలు నిర్వహించాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ కుమారి, ఏఎన్ఎం లక్ష్మి, ఎమ్ ఎల్ హెచ్ పీ వరలక్ష్మి, ఆశా కార్యకర్తలు నాగ సులోచన, సాదగ్ని తదితరులు పాల్గొన్నారు

తాడిపత్రి కేజీబీవీ జనరల్ హై స్కూల్ నందు బేటి బచావో బేటి పడావో కార్యక్రమం

తాడిపత్రి, నవంబర్ 26 (అనంత ప్రభ)

జిల్లా మహిళా శిశుసంక్షేమ శాఖ అధికారిని ఆదేశాల మేరకు తాడిపత్రి ప్రాజెక్టు సీడీపీఓ యస్. సాజిదా బేగం గారి ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో అనే నినాదంతో కేజీబీవీ జనరల్ హై స్కూల్ నందు ప్రోగ్రాం కండక్ట్ చేయడం జరిగినది. మొదటగా ఈరోజు రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని పిల్లలతో ప్రతిజ్ఞ చేయించి ప్రారంభించడం జరిగినది. బాలికలకు హక్కుల గురించి తెలియజేస్తూ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని బాల్య వివాహాల నిర్మూలన, బాలల హక్కులు, చట్టాల గురించి, పాఠశాల విద్యార్థుల డ్రాప్ అవుట్, మరియు మహిళల భద్రత కొరకు హెల్ప్ లైన్ నంబర్ల గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగినది. ఫోక్సో చట్టం గురించి మరియు శిక్షలు గురించి వివరించడం జరిగినది. అలాగే సమాజంలో మహిళలు పై జరుగుతున్న దాడులు హింస వాటి గురించి కూడా తెలియజేస్తూ ఉమెన్ హెల్ప్ లైన్ 181 మహిళల చట్టాల గురించి మరియు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఒకవేళ సమస్యలు వస్తే సఖీ సెంటర్ గురించి కూడా తెలియజేయడం జరిగినది. చివరగా విద్యార్థులకు బాల్య వివాహ నిర్మూలన, చట్టాలు, ఇంకా ఈ శిక్షణ లో భాగమైన అనేక అంశాల గురించి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, ఆటల పోటీలు నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఉమాదేవి, లక్ష్మీదేవి, రామలక్ష్మి, పాఠశాల ఎస్ఓ మునెమ్మ, ఓ ఎస్ సి సి డబ్ల్యూ మంజుల, సి హెచ్ ఎల్ కౌన్సిలర్ సురేష్ కుమార్, డి సి పి యు సోషల్ వర్కర్ వెంకట్ కుమార్, డి సి పి యు ఔట్ టీచ్ వర్కర్ రమాదేవి, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొనడం

శింగనమల మండల టిడిపి కన్వీనర్ గా గోరంట్ల మారుతీ నాయుడు

శింగనమల , నవంబర్ 26 (అనంత ప్రభ)

శింగనమల మండల టిడిపి కన్వీనర్ గా గోరంట్ల మారుతి నాయుడు ని టిడిపి అధిష్టానం అధికారికంగా ఎంపిక చేయడం జరిగింది.శిఃగనమల మండలంలోని పెరవలి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు మారుతి నాయుడు టిడిపి పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూటూ వస్తున్నారు. దీంతో పార్టీ అధిష్టానము శింగనమల టిడిపి మండల కన్వీనర్ గా ఆయనను అధికారికంగా ఎంపిక చేయడం జరిగింది.ఈ సందర్భంగా మారుతి నాయుడు మాట్లాడుతూ తనను టిడిపి మండల కన్వీనర్ గా ఎంపిక చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ టిడిపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు అనంతపురం జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మరియు టిడిపి సీనియర్ నాయకులకు,కార్యకర్తలకు అందరికి తాను ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. అదే విధంగా శింగనమల మండలంలోని టిడిపి నాయకులకు,కార్యకర్తలకు తాను నిత్యం అందుబాటులో ఉండి టిడిపి పార్టీ అభివృద్ధికి శాయి శక్తులా కృషి చేస్తానని తెలియజేశారు

డబ్బు కొట్టు, స్కెచ్ పట్టు, మండల సర్వేయర్ నిర్వాకం



కూడేరు, నవంబర్ 26 (అనంత ప్రభ)

కూడేరు మండలం కొర్రకోడు గ్రామంలో గ్రామ కంఠం స్థలంలో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఒక వ్యక్తి కి కొర్రకోడు గ్రామ కంఠం లో చోళసముద్రానికి వెళ్లే దారిలో సొంత ఖాళీ స్థలం ఉండగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ఎన్టీఆర్ గృహ నిర్మాణం చేసుకోవడానికి అవకాశం ఇవ్వడంతో స్థానికంగా ఇల్లు నిర్మించుకునే వ్యక్తి అతనుకు ఉన్నటువంటి ఖాళీ స్థలంలో ప్రభుత్వ ఇల్లు నిర్మించుకోవాలంటే ముందుగా పొజిషన్ పట్టా కోసం గ్రామ సచివాలయంలో దరఖాసుదారుడు అప్లై చేసుకుంటే ఆ దరఖాస్తును మండల సర్వేయర్ పరిశీలించి ఆ స్థలంలో కొలతలు వేసి అర్హత మేరకు స్కెచ్ ఇవ్వాల్సి ఉంటుంది. అయితే ఇల్లు నిర్మించుకోవాలని వ్యక్తి పొజిషన్ పట్టా కోసం గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకుని తాసిల్దార్ కార్యాలయానికి వచ్చి పొజిషన్ పట్టా కోసం స్కెచ్ వేయాలని గత రెండు నెలలుగా మండల సర్వేయర్ చుట్టూ తిరుగుతూ ఉన్న కనీసం పట్టించుకోవడంలేదని దరఖాసుదారుడు వాపోయారు. ఇదిలా ఉండగా పొజిషన్ పట్టా కోసం తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతుండడంతో మండల సర్వేరు ఆ దరఖాస్తుదారున్ని తాసిల్దార్ కార్యాలయానికి పిలిచి ఇంటి నిర్మాణం కోసం మేము నీకు స్కెచ్ వేయాలంటే చేతులు తడపాలని చెప్పినట్లు విశ్వసనీ సమాచారం, దాంతో దరఖాస్తుదారుడు కార్యాలయం చుట్టూ తిరగలేక స్కెచ్ కోసం మండల సర్వేయర్ సూచన మేరకు సెంటుకు 1000 రూపాయలు చొప్పున రెండు సెంట్లకు గాను 2000 రూపాయలను మండల సర్వేయర్ కు చేతులు తడిపిన వెంటనే అర్ధాంతరంగా పొజిషన్ పట్టాకు స్కెచ్ ఇచ్చినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తుంది.

రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న: కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున

తాడిపత్రి, నవంబర్ 26 (అనంత ప్రభ)

ఈరోజు తాడిపత్రి పట్టణం 30 వార్డ్ లో ఉన్నటువంటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో. రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని రాజ్యాంగ దినోత్సవ విశిష్టను మరియు రాజ్యాంగం గురించి ప్రసంగించడం జరిగినది. ప్రజలందరూ కులాలకు మతాలకు ప్రాంతాలకు లింగ వివక్షకు గురి కాకుండా ఐక్యమత్యంగా జీవిస్తున్నామంటే దానికి మూలం మన రాజ్యాంగం మాత్రమే అని విద్యార్థులకు తెలియజేయడం జరిగినది. విద్యార్థులు కూడా చదువుతోపాటు రాజ్యాంగాన్ని కూడా చదవాలని రాజ్యాంగంలోని కల్పించిన చట్టాలు గాని హక్కుల గురించి గానీ తూచా తప్పకుండా తెలుసుకోవాలని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున మరియు ఇన్చార్జ్ హెడ్మాస్టర్ రామ్మోహన్ రెడ్డి గారు, ఉపాధ్యాయులు మంజునాథ్, శ్రీరాముల్ రెడ్డి, అనబాట లక్ష్మి, ప్రతాప్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న వేలూరు రంగయ్య, మాదాల అనిల్,

యాడికి, నవంబర్ 26 (అనంత ప్రభ)

యాడికి మండలం రాయలచెరువులో బుధవారం నాయి బ్రాహ్మణ సంఘానికి చెందిన మంగళ ఓబులేసు గృహప్రవేశ కార్యక్రమములో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టీడీపీ మాజీ మండల కన్వీనర్ మాదాల అనిల్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఓబులేసుకు శుభాకాంక్షలు తెలియజేశారు. గృహప్రవేశ వేడుకల్లో నెట్టికంటయ్య, మళ్ళ గుండ్ల గోపాల్, నాగరాజు గౌడ్, నరేంద్ర బాబు, తలారి రమేష్ తదితరులు పాల్గొన్నారు

యాడికి జడ్పీ హైస్కూల్లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

యాడికి, నవంబర్ 26 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమ ప్రారంభంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటం, విగ్రహానికి ఎంపీడీవో వీర్రాజు, డిప్యూటీ ఎంపీడీవో శశికళ, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంఈఓ కాశప్ప తదితర అధికారులు, పాఠశాల సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అపార కృషితో 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని రూపొందించి దేశానికి అందించిన విధానాన్ని వివరించారు. రాజ్యాంగంలో నిక్షిప్తమైన మౌలిక హక్కులు, బాధ్యతలు, ప్రజాస్వామ్య విలువలు, సెక్యులరిజం, సమానత్వం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాజ్యాంగాన్ని గౌరవించడం, దాని సూత్రాలను అనుసరించడం ప్రతి పౌరుని కర్తవ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం చంద్రశేఖర్, అంగన్వాడి సిబ్బంది, సచివాలయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

వైసిపి నాయకుడిని పరామర్శించిన మండల కన్వీనర్

యాడికి, నవంబర్ 26 (అనంత ప్రభ)

యాడికి మండలం పచ్చారుమేకలపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు పరిమి చిన్న వెంకట నాయుడు ఇటీవల మధుమేహం వ్యాధితో బాధపడుతూ హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది, ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న వైసీపీ మండల కన్వీనర్ ఎం సంజీవరాయుడు చిన్న వెంకట నాయుడు ఇంటి దగ్గరకు వెళ్లి ఆరోగ్య స్థితి అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రాగుల వెంకటరామిరెడ్డి,మాజీ డీలర్ రామాంజనేయులు, నాగరాజు, జగదీశ్వర్ నాయుడు, రామాంజనేయులు, మనోహర్ రెడ్డి,నాగేష్ తదితరులు పరామర్శించారు